


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ | ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు | ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి అడ్వకేట్ B.A.LL.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 01-12-2022 సంపుటి : 04 సంచిక :89 పేజీలు : 4 వెల : రూ 3-00


# జగనన్న విద్యాదీవెన నిధుల విడుదల



అమరావతి: జగనన్న విద్యాదీవెన పథకం కింద విద్యార్థులకు జూలై-సెప్టెంబర్ త్రైమాసికం నిధులను సీఎం వైఎస్ జగన్ బుధవారం విడుదల చేయనున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.694 కోట్లు జమ చేస్తారు. దీనివల్ల మొత్తం 11.02 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. మొత్తం మీద ఇప్పటివరకు ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద రూ.12,401 కోట్లు విడుదల చేసింది.ఆర్థికస్తోమత లేక ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని జగనన్న విద్యాదీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటును అమలు చేస్తోంది. తల్లిదండ్రులపై భారం పడకుండా కాలేజీలకు ఎంత మొత్తం ఫీజు ఉన్నా ఆ మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఫీజులను ప్రతి త్రైమాసికం క్యాలెండర్ ప్రకారం విడుదల చేయడంతో కాలేజీల యాజమాన్యాలకూ ప్రయోజనం చేకూరుతోంది.గత ప్రభుత్వ హయాంలో అప్పులపాలైన తల్లిదండ్రులు..గత ప్రభుత్వం హయాంలో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అమలు చేయలేదు. కాలేజీల్లో ఫీజు రూ.లక్షల్లో ఉన్నా కేవలం

**మదనపల్లెలో నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న సీఎం జగన్**

**జూలై-సెప్టెంబర్ త్రైమాసికం నిధుల విడుదల**

**11.02 లక్షల మంది విద్యార్థులకు రూ.694 కోట్ల మేర ప్రయోజనం**

**ఇప్పటివరకు విద్యా, వసతి దీవెన పథకాల కింద రూ.12,401 కోట్లు**

రూ.35,000 మాత్రమే ఇచ్చి అప్పటి టీడీపీ ప్రభుత్వం చేతులు దులిపేసుకుంది. పైగా ఆ అరకొర మొత్తాన్ని కూడా సకాలంలో చెల్లించేది కాదు. దీంతో తల్లిదండ్రులు అప్పుల పాలయ్యారు. అనేకమంది విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయాయి.ఇలా గత ప్రభుత్వం 2017 నుంచి పెట్టిన బకాయిలు దాదాపు రూ.1,778 కోట్లతో కలిపి జగనన్న విద్యా దీవెన కింద రూ.9,052 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ. 3,349 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించింది. ఈ నిధులతో కలిపి ఇప్పటివరకు ఈ రెండు పథకాల కింద రూ.12,401 కోట్లు సాయమందించింది.ఇంత పెద్దమొత్తంలో పేద విద్యార్థుల చదువుల కోసం వెచ్చించిన మరో ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేకపోవడం గమనార్హం. పేద విద్యార్థులు ఉన్నత చదువులు నిరాటంకంగా అభ్యసించేందుకు ఎలాంటి పరిమితులు విధించకుండా ఈ పథకాలను అందిస్తుండటం విశేషం.ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు.పేద విద్యార్థులు భోజనం, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా జగనన్న వసతి దీవెన పథకం కింద ఏటా 2 వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించేవారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ సీఎస్‌గా కేఎస్ జవహర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.ఎస్. జవహర్‌రెడ్డి బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు.సమీర్ శర్మ పదవీ విరమణ నేపథ్యంలో కొత్త సీఎస్‌గా జవహర్‌రెడ్డిని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త ప్రధాన కార్యదర్శిగా ఆయన ఇవాళే బాధ్యతలు స్వీకరించారు. 2024 జూన్ వరకు ఆయన ఈ పోస్టులో కొనసాగే అవకాశం ఉంది. 1990 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ జవహర్‌రెడ్డి.. సీఎంకు ప్రత్యేక కార్యదర్శిగా పని చేశారు.బాధ్యతల స్వీకరణ సందర్భంగా.. ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారాయన. సీఎం ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి దాకా అందేందుకు కృషి చేస్తానని, పల్లెల్లోని పేదలకు ఫలాలు అందేలా యంత్రంగాన్ని నడిపిస్తాని కేఎస్ జవహర్‌రెడ్డి ప్రకటించారు.

# జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఈడీ షాక్..

**రూ.22.10 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్**




హైదరాబాద్: మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి సోదరుడు జేసీ ప్రభాకర్ రెడ్డికి ఈడీ షాకిచ్చింది. బీఎస్-4 వాహనాల రిజిస్ట్రేషన్లలో అవకతవకలకు సంబంధించి ప్రభాకర్ రెడ్డి కంపెనీకి చెందిన రూ.22.10 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆయన అనుచరుడు గోపాల్‌రెడ్డి ఆస్తులను కూడా అటాచ్ చేసింది. వీటిలో దివాకర్ రోడ్‌లైన్స్, జటధా ఇండస్ట్రీస్, సి.గోపాల్ రెడ్డి అండ్ కో ఆస్తులు కూడా ఉన్నాయి.సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా బీఎస్-4 వాహనాల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించామని ఈడీ పేర్కొన్నది. జటధర ఇండస్ట్రీస్, గోపాల్‌రెడ్డి అండ్ కో బీఎస్-4 వాహనాలను కొనుగోలు చేసిందని చెప్పారు. వాటి రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.బీఎస్ 3 వాహనాలను బీఎస్ 4 వాహనాలుగా నకిలీ ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారని జేసీ ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. గడువు తీరి విక్రయం కాకుండా ఉన్న 154 లారీలను నాగాలాండ్‌లో స్క్రాప్ కింద కొనుగోలు చేశారు. వాటిని 2018లో నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. వీటిలో కొన్నింటిని ఇతరులకు విక్రయించారు. మరికొన్నింటిని జేసీ కంపెనీ నిర్వహిస్తుంది. అయితే ఈ వాహనాలు కొనుగోలు చేసిన కొందరు.. నకిలీ పత్రాలతో తమకు కట్టబెట్టారని జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా మనీలాండరింగ్ కేసు నమోదుచేసిన ఈడీ.. విచారణ ప్రారంభించింది. ఇందులో భాగంగా జేసీ సోదరుల ఇండ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డిని ఇప్పటికే విచారించిన విషయం విధితమే.

# ఆంబులెన్స్‌కి దారివ్వండి.. మదనపల్లె పర్యటనలో అధికారులతో సీఎం జగన్



అన్నమయ్య జిల్లా: బుధవారం మదనపల్లె పర్యటనలో.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తన మంచి గుణం ప్రదర్శించారు. పర్యటనలో భాగంగా వేదిక వద్దకు ఆయన చేరుకునే సమయంలో ఆయన కాన్వాయ్‌కు ఓ ఆంబులెన్స్ ఎదురొచ్చింది.అప్పటికే రోడ్డుకు ఇరువైపులా వైఎస్సార్‌సీపీ అభిమానులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులతో రోడ్డు కిక్కిరిసిపోయింది. అయితే అంతహడావుడిలోనూ ఓ ఆంబులెన్స్ రాకను గమనించిన సీఎం జగన్.. దానికి దారి ఇవ్వాలంటూ అధికారులకు సూచించారు.దీంతో.. కాన్వాయ్ బస్సుని పక్కన ఆపించి అంబులెన్సుకు దారిచ్చారు అధికారులు. ఆ సమయంలో ఆంబులెన్స్ నుంచి పేషెంట్ బంధువులు చేతులెత్తి సీఎం జగన్‌కు నమస్కరించారు.

# నిందితుల విడుదలను సవాల్ చేస్తూ.. 'సుప్రీం'లో బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్..!



2002 గోద్రా అల్లర్లలో తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన 11 మందిని దోషులను ముందస్తుగా విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్ బానో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. నిందితుల విడుదలపై సర్వోన్నత న్యాయస్థానంలో బుధవారం రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. దోషులను విడుదల చేసేందుకు 1992 నాటి రెమిషన్ నిబంధనలను వర్తింపజేసేందుకు గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇస్తూ సుప్రీంకోర్టు 13న ఉత్తర్వులను పునః సమీక్షించాలని బిల్కిస్ బానో కోరారు.బిల్కిస్ బానో తరఫు న్యాయవాది పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఇంతకు ముందు దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారించవచ్చా? ఒకే బెంచ్ ముందు విచారించవచ్చా? అనే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. బిల్కిస్ బానో కేసులో ఇప్పటి వరకు సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇంతకు ముందు అక్టోబర్ 21న 'నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్' దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఇప్పటికే విచారణ జరుపుతున్నది. మహిళా సంస్థ తరఫున ఓ పిటిషన్ దాఖలైంది. ఈ కేసులో దోషులకు శిక్ష తగ్గించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. 2002 గోద్రా అల్లర్ల సమయంలో బిల్కిన్ బానో వయసు 21 సంవత్సరాలు.అప్పటికే ఐదు నెలల గర్భవతి కాగా.. అల్లర్ల సమయంలో పారిపోతున్న సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరుగడంతో పాటు ఆమె

కుటుంబంలోని ఏడుగురు హత్యకు గురయ్యారు. మృతుల్లో బిల్కిస్ బానో మూడేళ్ల కూతురు సైతం ఉన్నది. ఈ కేసులో 11 మంది నిందితులకు జీవితఖైదు ఖరారు కాగా.. ఈ ఏడాది ఆగస్టు 15న నిందితులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది.అంతకు ముందు గోద్రా సబ్ జైలులో నిందితులు 15 సంవత్సరాలకుపైగా శిక్ష అనుభవించారు. అయితే, బిల్కిస్ బానో కేసు నిందితులను విడుదల చేయడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

# రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం బుధవారం(నవంబర్ 30న) కన్నుల పండువగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా క్రీడాకారులు పురస్కారాలు అందుకున్నారు.క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును టేబుల్ టెన్నిస్ స్టార్ ఆచంట శరత్ కమల్ అందుకోగా.. 25 మంది క్రీడాకారులు అర్జున అవార్డు అందుకున్నారు.వీరిలో బాక్సర్ నిఖత్ జరీన్, బ్యాడ్మింటన్ స్టార్ హెచ్ ప్రణయ్, చెస్ సంచలనం ఆర్ ప్రజ్ఞానంద, ఆకుల శ్రీజ తదితరులు ఉన్నారు. ఇక 8 మంది కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డులను అందజేశారు.భారత క్రీడా మంత్రిత్వ శాఖ ఈ ఏడాది క్రీడా అవార్డులను నవంబర్ 14న ఈ అవార్డులను ప్రకటించింది.అర్జున అవార్డులు:సీమా పూనియా (అథ్లెటిక్స్), ఆల్డస్ పాల్ (అథ్లెటిక్స్), అవినాష్ సాబుల్ (అథ్లెటిక్స్), లక్ష్య సేన్ (బ్యాడ్మింటన్), హెచ్‌ఎస్ ప్రణయ్ (బ్యాడ్మింటన్), అమిత్ (బాక్సింగ్), నిఖత్ జరీన్ (బాక్సింగ్), భక్తి కులకర్ణి (చెస్) , ఆర్ ప్రజ్ఞానంద (చెస్), దీప్ గ్రేస్ ఇక్కా (హాకీ), ??సుశీలా దేవి (జూడో), సాక్షి కుమారి (కబడ్డీ), నయన్ మోని సైకియా (లోన్‌బాల్), సాగర్ ఓవల్కర్ (మల్కాంబ్), ఎలవెనిల్ వలరివన్ (షూటింగ్), ఓంప్రకాష్ మిథర్వాల్ (షూటింగ్) శ్రీజ ఆకుల (టేబుల్ టెన్నిస్), వికాస్ ఠాకూర్ (వెయిట్ లిఫ్టింగ్), అన్షు (రెజ్లింగ్), సరిత (రెజ్లింగ్), పర్వీన్ (వుషు), మాన్సీ జోషి (పారా బ్యాడ్మింటన్), తరుణ్ ధిల్లాన్ (పారా బ్యాడ్మింటన్), స్వప్నిల్ పాటిల్ (పారా స్విమ్మింగ్), జెర్లిన్ అనికా జె (చెవిటి బ్యాడ్మింటన్)ద్రోణాచార్య అవార్డు (రెగ్యులర్ విభాగంలో కోచ్‌లకు): జీవన్‌జోత్ సింగ్ తేజ (ఆర్చరీ), మహ్మద్ అలీ కమర్ (బాక్సింగ్), సుమా షిరూర్ (పారా-షూటింగ్) మరియు సుజిత్ మాన్ (రెజ్లింగ్)జీవితకాల పురస్కారం: దినేష్ లాడ్ (క్రికెట్), బిమల్ ఘోష్ (ఫుట్‌బాల్), రాజ్ సింగ్ (రెజ్లింగ్)ధ్యాన్ చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు: అశ్విని అక్కుంజీ (అథ్లెటిక్స్), ధరమ్‌వీర్ సింగ్ (హాకీ), ??బిసి సురేష్ (కబడ్డీ), నీర్ బహదూర్ గురుంగ్ (పారా అథ్లెటిక్స్)

# ఏపీలో వర్షాలు..

**రానున్న రెండు రోజుల్లో..**

విశాఖపట్నం: రాష్ట్రంలో దిగువస్థాయి నుంచి ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో రానున్న రెండురోజుల్లో మళ్లీ వర్షాలు మొదలు కానున్నాయి.గురువారం నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం రాత్రి నివేదికలో తెలిపింది.అదే



సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులకు కూడా ఆస్కారం ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాలో మాత్రం పొడి వాతావరణం నెలకొంటుం దని తెలిపింది. మరోవైపు డిసెంబర్ నాలుగో తేదీన దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం విలీనం కానుంది. తరువాత అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

# శ్రీవారి బ్రేక్ దర్శనంలో మార్పులు.. రేపటి (డిసెంబర్ 1) నుంచే అమలులోకి!

**తిరుమలలో ఉదయం 8 గంటల నుంచి బ్రేక్ దర్శనాలు**

**సామాన్య భక్తులకు తగ్గనున్న నిరీక్షణ సమయం**

**నెలరోజులు ప్రయోగాత్మక పరిశీలన**

తిరుమల: డిసెంబర్ 1వ తేదీ నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శన సమయం మారనుంది.రాత్రిపూట వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉండే భక్తులకు ఉదయం త్వరగా స్వామి వారి దర్శనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది టీటీడీ పాలకమండలి. వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లున్న భక్తులను ప్రస్తుతం ఉదయం 6 గంటలకు దర్శనానికి అనుమతిస్తున్న టీటీడీ.. గురువారం(డిసెంబర్ 1) నుంచి ఉదయం 8 గంటలకు అనుమతించనుంది. ప్రొటోకాల్, శ్రీవాణి ట్రస్టు టికెట్ల భక్తులను ముందుగా అనుమతిస్తారు.స్వామికి రెండోగంట నివేదన తరువాత 10.30 గంటల నుంచి జనరల్ బ్రేక్ దర్శనం టికెట్లున్న భక్తులను, తరువాత టీటీడీ ఉద్యోగుల కుటుంబసభ్యులను దర్శనానికి అనుమతించనున్నారు. దీంతో సామాన్య భక్తులు స్వామి దర్శనం కోసం వేచి ఉండే సమయం తగ్గనుంది. నెలరోజులు ఈ విధానాన్ని పరిశీలించి ఇలాగే కొనసాగించాలా, లేక పాత పద్ధతినే అమలుచేయాలా అని టీటీడీ నిర్ణయం తీసుకోనుంది.ఈ మేరకు బుధవారం అన్నమయ్య పాలక మండలిలో చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన టీటీడీ పాలకమండలి భేటీ అయ్యింది. రేపటి నుంచి వీఐపీ దర్శన సమయంలో మార్పుతో పాటు ఆనంద నిలయం స్వర్ణమయం అంశంపై పాలకమండలి చర్చిస్తోంది. అంతేకాదు.. వసతి సమస్య నివారణ పైనా చర్చించినట్లు తెలుస్తోంది.శ్రీవారి ఆలయంలో 1994కి పూర్వం వీఐపీ బ్రేక్ దర్శనాలు లేవు. అప్పటివరకు భక్తులందరినీ స్వామి దర్శనానికి కులశేఖరపడి వరకు అనుమతిస్తుండడంతో వీఐపీలు ఏ సమయంలో వచ్చినా దర్శనానికి అనుమతించేవారు. ఆ తరువాత సిఫార్సు లేఖల విధానం మొదలైంది. సాయంత్రం నైవేద్య సమర్పణ తరువాత వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించేవారు.

# సంపాదకీయం

గురువారం 01-12-2022

## నిరుద్యోగ భారతంపై దృష్టి పెట్టాలి

భారత్ ఇప్పుడు సుదీర్ఘ లక్ష్యాలను పెట్టుకోవాల్సిన అవసరముంది. 75 ఏళ్లలో ఎన్నో మార్పులు వచ్చాయి. మరో పాతికేళ్లలో ఇంకెంతో మారాల్సి ఉంది. అంటే..100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే నాటికి...భారత్ టాప్‌గా నిలవాలి. ఇందుకోసం ఏం చేయాలి..? ఈ ప్రశ్నకు ఆర్థిక నిపుణులు కొన్ని సలహాలు, సూచనలు చేస్తున్నారు. సెక్టార్లు, ప్రాంతాల వారీగా కొత్త ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది వాళ్లు చేస్తున్న ప్రధాన సూచన. అంటే...ప్రాంతాల వారీగా విధానాల్లో మార్పులు చేయాలి. ఆయా క్లస్టర్లకు ఎలాంటి వసతులు అవసరం, ఎలాంటి పాలసీలు అమలు చేస్తే వృద్ధి రేటు పరుగులు పెడుతుంది అన్న అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. ఇందుకోసం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం తప్పనిసరి. తక్కువ నైపుణ్యాలున్న కార్మికులు, మహిళలపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఆదాయం బాగా వస్తుంది అనుకున్న విభాగాలను గుర్తించి అక్కడ మానవ వనరులను పెంచటమూ కీలకమే. అత్యధిక ఉత్పాదకతను సాధించేందుకు అవకాశమున్న అన్ని చోట్లా పెట్టుబడులు పెట్టి...ఉద్యోగావకాశాలనూ పెంచాలి. ఉద్యోగాల కోసం ఏళ్ల పాటు వెతుక్కునే పరిస్థితులు పోయి...వారినే ఉద్యోగాలు వెతుక్కుని వచ్చే స్పేస్‌ను క్రియేట్ చేయాలని చాలా స్పష్టంగా చెబుతున్నారు నిపుణులు. ఏ రంగాల్లో అయితే మానవ వనరులు ఎక్కువ అవసరం అవుతాయో గమనించి...అందుకు తగ్గట్టుగా ఆ రంగంలో సంస్కరణలు చేపట్టాలి. బాల్యంలోనే పేదరికం అనుభవించడం, మెరుగైన ఆరోగ్య సేవలు లేక ఇబ్బందులు పడటం లాంటి సమస్యలు ఎదుర్కొన్న వారికి...దీర్ఘకాలం పాటు ఆ ప్రభావం పడుతుంది. చదువుల్లోనూ వెనకబడిపోతారు. ఈ కారణంగానే...మార్కెట్‌లో డిమాండ్ లేక ఏ పని దొరికితే ఆ పని చేసుకుంటారు. శ్రమకు తగ్గ ఫలితమూ ఉండదు. అందుకే...బాల్యంలోనే వారికి సరైన విద్య, వైద్యం అందించేలా చర్యలు చేపడితే...అది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థనే పరుగులు పెట్టిస్తుంది. మార్కెట్‌లోని కాంపిటీషన్‌ను ఇంకా బలోపేతం చేయడమూ కీలకమే. చాలా విభాగాల్లోని మార్కెట్ స్ట్రక్చర్లు సరిగా లేకపోవటమే సమస్యలు తెచ్చి పెడుతోంది. ఇదే భారత్‌ను వెనక్కి నెడుతోంది. డిజిటల్ మార్కెట్‌కు అనుగుణంగా మార్పులు చేస్తూనే...కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసమరైన వాతావరణం సృష్టించాలి. విలువ ఆధారిత పోటీతత్వాన్ని పెంచి, ఆయా కంపెనీల ఉత్పాదకతను భారీగా పెంచాలి. ఇందుకోసం..ప్రభుత్వాలు.. ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలి. తద్వారా సప్లై అండ్ డిమాండ్ సైకిల్‌లో ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా ప్రయాణం సాగిపోతుంది.కొత్తగా వస్తున్న పరిశ్రమలు ఈ పోటీని తట్టుకుని నిలబడటానికి కాస్త సమయం పడుతుంది. అందుకే..ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి సారించి ఆయా కంపెనీలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. పెట్టుబడులు భారీగా తరలి వస్తాయన్న భరోసా కల్పించాలి. స్థానికంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌తోనూ అనుసంధానమవ్వాలి. ఆర్థిక, సామాజిక అభివృద్ధి ఎజెండాలను ఇంటిగ్రేట్ చేయాల్సి ఉంటుంది. 2047 నాటికి భారత్ 100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటుంది. ఆ సమయానికి...ఈ లక్ష్యం సాధించాలి. అంతే కాదు. ఉద్యోగాలు క్రియేట్ చేయటంలోనూ...2047 నాటికి వ్యూహాలు మార్చుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగాల కల్పనతోనే..దేశ ఉత్పాదకత పెరుగుతుంది. పరిశ్రమల్లో కొత్త సర్వీసులను ప్రారంభించి...వాటిలో కొత్త ఉద్యోగాలు సృష్టించడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా...టెక్నాలజీల్లో మార్పులు అందిపుచ్చుకుంటే ఇదేమంత కష్టం కాదు. తక్కువ నైపుణ్యాలున్నశ్రామికులకు...స్కిల్ అప్‌గ్రేడేషన్ చేస్తే చాలా వరకు మార్పులు వస్తాయి. ఇందుకోసం...ఆర్థికంగా, పారిశ్రామికంగా విధానాల్లో సంస్కరణలు చేయాలి. వీటితో పాటు పోటీని తట్టుకుని నిలబడే సంస్థలు స్థాపించటమూ కీలకమే. అంటే..అంకురాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంటుంది. ఎదిగేందుకు కొత్త అవకాశాలు చూపించాలి. అనవసరపు వ్యయాలు తగ్గించుకునేందుకు...డిజిటలైజేష్ వైపు మళ్లాలి. మార్కెట్ నుంచి ఐసోలేట్ అవకుండా నిత్యం పరిస్థితులను గమనిస్తూ ఉండాలి. ఈ అన్ని అంశాలపైనా దృష్టి సారిస్తే...పారిశ్రామిక రంగంలో చాలా వరకు మార్పులు వస్తాయి. నిరుద్యోగ రేటూ తగ్గిపోతుంది.

# పాపం... జవహర్



కాకినాడ, నవంబర్ 30, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి, రాజమండ్రి జిల్లా పార్టీ అధ్యక్ష్యుడు కె. ఎస్. జౌవహర్ గందరగోళ పరిస్థితిలో పడ్డారు. ఎక్సైజ్‌శాఖకు మంత్రిగా చేసి కొవ్వూరు నియోజకవర్గంలో చక్రం తిప్పిన ఆయన తాజాగా చాలా ఇరకాటంలో పడినట్లు తెలుస్తోంది. పూర్వం పార్టీకి కంచుకోట అయిన కొవ్వూరులో కమ్మ సామాజిక వర్గానిదే హవా. నిత్యం చాలా కార్యక్రమాలతో బిజీగా ఉండే టీడీపీ కేడర్ తాజా పరిస్థితిల వల్ల విసుగెత్తిపోతోంది. చంద్రబాబు పర్యటనలో టీడీపీ వర్గాలు బాహ బాహీకి దిగితే వైసీపీ ముందు చులకన అవుతామనే భావనలో ఉన్నారు. కమ్మ సామా జిక వర్గంలో ఒక బలమైన వర్గం జవహర్‌ను పార్టీ నుంచి పొమ్మన కుండా పొగపెట్టే ప్రయత్నంలో పడినట్లు తెలుస్తోంది. జవహర్ రాజమండ్రి జిల్లాకు టీడీపీ అధ్యక్ష్యుడు అయినా, మాజీ మంత్రి అయినా సరే నియోజ కర్గంలో ఆ స్థాయి ట్రీట్‌మెంటు లేదు. దీంతో ఆయన మానసికంగా కుంగిపోతున్నారు. మొన్నటి అమరావతి రైతులు పాదయాత్ర విషయమై పెట్టిన రౌండు టేబుల్ సమావేశంలో జవహర్ వర్గానికి అతని వ్యతిరేక వర్గానికి తీవ్ర పోరు బహటంగా జరిగింది. అదే విధంగా డిసెంబరు 2న జరగనున్న అధినేత చంద్రబాబు కొవ్వూరు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సభలో కూడా జవహర్‌కు అవమానం జరిగింది. అతని వ్యతిరేకవర్గం కనీసం వేదిక మీదకు కూడా ఆహ్వానించలేదు. దీంతో జవహర్ మానసికమైన ఆవేదనకు గురి అవుతున్నారు. దళిత వర్గానికి చెందని వారు కావడంతో ఇలా చేస్తున్నారని అంటున్నారు. ఆ నేపథ్యంలో డిసెంబరు 2న నియోజవకర్గంలో చంద్రబాబు పర్యటన ఎలా సాగుతుంది అనే విషయం పెద్ద చర్యగా మారింది. పార్టీలోనే అంతర్గత కుమ్ములాటలుంటే ఇక భవిష్యత్తు ఏంటీ అనే మీమాంసలో కేడర్ పడింది. అదిష్టానం కూడా తల పట్టుకుంటుంది. రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు బుచ్చియ్య చౌదరిని పంపినా ఫలితం లేకుండా పోయింది.కె. ఎస్ జవహర్ ఉపాధ్యయ వృత్తిలో ఉండేవారు. అతను ఉపాధ్యాయ సంఘాల్లో ఉండి అనేక సమస్యలపై పోరాటాలు చేసే వారు. వాస్తవానికి కృష్ణా జిల్లా తిరువూరునకు చెందిన జవహర్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు గుర్తించారు. పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు సీటు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ఆయన 2014లో కొవ్వూరు సీటు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో జవహర్ గెలుపొందారు. వెంటనే చంద్రబాబు కేబినెట్ ఎక్సైజ్ శాఖా మంత్రిగా అవకాశం ఇచ్చారు. అప్పటి దాకా ఎన్నికల్లో కష్టపడి పని చేసిన కేడర్.. జవహర్ మంత్రి అయ్యే సరికి అతనిపై విమర్శలు ప్రారంభించారు. ఫలితంగా రెండు వర్గాలుగా చీలిపోయాయి. దీంతో 2019లో జవహర్‌కు సీటు ఇవ్వవద్దని వ్యతిరేక వర్గం బాహటంగా ప్రచారం చేసింది. ఆ మేరకు చంద్రబాబుకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. దీంతో చంద్రబాబు దళిత వర్గానికి చెందిన జవహర్‌ను వదులుకోలేక తన సొంత నియోజకవర్గం అయిన తిరువూరునకు పంపారు. అక్కడ సీటు ఇచ్చి పోటీ చేయించారు. అక్కడ కూడా జవహర్‌కు కేడర్ సహకరించడం లేదు. ఫలితంగా ఓటమి రుచి చూశారు. అక్కడి నుంచి జవహర్ పార్టీలో స్లో అయ్యారు. ఒకానొక దశలో పార్టీకి రాజీనామా చేయనున్నారనే వార్తలు వచ్చాయి. మాజీ మంత్రి ఆర్దిక ఇబ్బందుల్లో పడ్డారనే కథనాలు కూడా వచ్చాయి. విషయం తెలుసుకొన్న నాటి పార్టీ అధ్యక్షుడు కళా వెంకటరావు కూడా జవహర్‌తో మాట్లాడినట్లు సమాచారం.అయితే జవహర్‌ను రాజమండ్రి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పార్టీ నియామకం చేసింది. అయితే ఆయన వ్యతిరేక వర్గం మాత్రం శాంతించలేదు. జవహర్‌కు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తునే ఉన్నారు. జవహర్ ఎప్పుడు కొవ్వూరు నియోజకవర్గం వచ్చినా ఏదో ఒక గొడవ జరుగుతునే ఉంటుంది. గత నెలలో అమరావతి రైతులు పాదయాత్ర విజయవంతం చేయడం కోసం రౌండు టేబుల్ సమావేశం పెట్టుకొన్నారు. నాడు కూడా మాజీ మంత్రి జవహర్ వచ్చే సరికి అతని వ్యతిరేక వర్గం విరుచుకుపడ్డారు. అదే విధంగా డిసెంబరు 2న పార్టీ అధినేత చంద్రబాబు కొవ్వూరు రానున్నారు. ఆయ సభను విజయవంతం చేయడం కోసం కొవ్వూరులో సమావేశం పెట్టుకొన్నారు. దీనికి హాజరైన జవహర్‌కు తీవ్ర అవమానం జరిగింది. కనీసం వేదిక మీదకు కూడా పిలవలేదు. విషయమై రాజమండ్రి శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చియ్య చౌదరి ఎంత వారించినా వినలేదు. దీంతో ఇక్కడి టీడీపీ పరిస్థితిలు రోజు రోజుకు వేడెక్కుతున్నాయి. చంద్రబాబు సభ విజయ వంతం అయ్యేనా అనే ప్రశ్న ఉద్భవిస్తుంది. పూర్వం పార్టీకి కంచుకోట అయిన కొవ్వూరులో కమ్మ సామాజిక వర్గానిదే హవా. నిత్యం అనేక కార్యక్రమాలతో బిజీగాఉండే టీడీపీ కేడర్ తాజా పరిస్థితిల వల్ల విసుగెత్తిపోతోంది. చంద్రబాబు పర్యటనలో టీడీపీ వర్గాలు బాహ బాహీకి దిగితే వైసీపీ ముందు చులకన అవుతామనే భావనలో ఉన్నారు.

# కృష్ణాలో గంజాయి కలకలం...



విజయవాడ, నవంబర్ 30, నూజివీడు పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో గంజాయి వ్యవహారం కలకలం రేపుతోంది. చీకటి పడిందంటే చాలు, గంజాయి సేవించిన యువకులు అరుపులు కేకలతో ఎంఆర్ అప్పారావు కాలనీలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాత్రి 7 దాటాక కాలనీలో తిరగాలంటే భయాందోళనలకు గురవుతున్నామని కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో గంజాయి సేవించి ఆగడాలను పాల్పడుతున్న యువకుల సంఖ్య పెరుగుతుందని స్థానికులు అంటున్నారు.నూజివీడు పేరు చెప్పగానే దేశంలో ఎక్కడ తెలుగు వారు ఉన్నా ముందుగా గుర్తుకు వచ్చేది మామిడి. మామిడికి నూజివీడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్. ఇక్కడ నుంచి మామిడి రసాలు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతుంటాయి. ప్రశాంతంగా ఉండే నూజివీడులో ఇప్పుడు గంజాయి వ్యవహారం చర్చనీయాశంగా మారుతుంది. స్థానికంగా ఉన్న యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. గంజాయి, వైట్‌నర్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. ఇటీవల కాలంలో నూజివీడు ఎమ్మార్ అప్పారావు కాలనీలో గంజాయి సేవించి ఆగడాలకు పాల్పడుతున్న యువత సంఖ్య పెరుగుతుందని స్థానికులు అంటున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా, గంజాయి మత్తులో ఉన్నకొందరు యువకులు దాడులకు పాల్పడుతున్నారని అంటున్నారు. గతంలో ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై పోలీసులు ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి వాహనాలపై వెళ్ళే యువకులను ఆపి తనఖీ చేయటంతో కొంత మేర యువకుల ఆగడాలు తగ్గాయి. ఇప్పుడు మళ్లీ కొందరు యువకులు గంజాయిని సేవించి అల్లర్లకు కారణమవుతున్నారని అంటున్నారు. కాలనీపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు రిక్వస్ట్ చేస్తున్నారు. నూజివీడు వంటి ప్రాంతంలో ఈ మధ్య కాలంలో ఈ తరహా ఘటనలు వెలుగులోకి రావటం వెనుక కారణాలపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు ప్రాంతం గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో ఉండేది. దీంతో కృష్ణాజిల్లా పోలీసులు ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. అయితే ఇప్పుడు జిల్లాల విభజన తరువాత పోలీసులు పరిధి కూడా మారింది. ఏలూరు జిల్లా పరిధిలోకి నూజివీడు ప్రాంతం వచ్చింది. పోలీసులు పరిధులు మారటంతో నిఘా వర్గాలకు సైతం తెలియకుండానే, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలను కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. అంతేకాదు, నూజివీడు ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాలకు సరిహద్దు ఉండటంతో పోలీసుల నిఘా కూడా కొరవడిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దీంతో గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా కూడా జోరుగా సాగటంతో యువత చాలా సునాయాసంగా వాటిని కొనుగోలు చేస్తున్నారని అంటున్నారుఈ వ్యవహారంపై స్థానిక పోలీసులు కూడా ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడటంతో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని నూజివీడు ఎస్పై మూర్తి అంటున్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఎవరైనా గంజాయి సేవించినా, అమ్మినా సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇప్పటికే గంజాయి సేవించిన యువకులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించామని ప్రజలు కూడా సహకరించి ముందుకు వస్తే గంజాయిని సమూలంగా నిర్మూలించే అవకాశం ఉందంటున్నారు. ప్రజలు కూడా సహకరిస్తేనే యువత పెడదోవ పట్టకుండా పోలీసులు తీసుకునే చర్యలు ఫలితాలు ఇస్తాయని అంటున్నారు

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశము సజావుగా సాగింది



నందికొట్కూరు డిసెంబర్ 1,నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం నాడు జై కిసాన్ పార్కు నందు నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి దాదాపు 25 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా 10 శాఖల అధికారులు మాత్రమే హజరయ్యారని...మిగతా శాఖలకు చెందిన అధికారులు ఎందుకు గైర్హాజరు అవుతున్నారని మున్సిపల్ కమిషనర్ ను కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. నందికొట్కూరుమున్సిపల్ కమిషనర్ కిషోర్ స్పందిస్తూ.కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరైన అన్ని శాఖల అధికారులపై వారి శాఖా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి శాఖపరమై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా నందికొట్కూరు పట్టణంలో యన్.టి.ఆర్ జలాశయం ఆక్రమణకు గురైందని గత వారం రోజులుగా ఆయా వార్తా పత్రికల్లో ప్రచురితమవుతున్నా కూడా ఎన్టీఆర్ జలాశయానికి సంబంధించిన అధికారుల నుంచి ఎలాంటి స్పందన రావడంలేదని అసహనం వ్యక్తం చేశారు. నందికొట్కూరు పట్టణం చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులకు పట్టదా.ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. రెవెన్యూ శాఖ అధికారులది మాది కాదని, దేవాదాయ శాఖ అధికారులది మాది కాదని, అందరూ మాది కాదని చెబుతూ ఉంటే మరి ఆ ప్రభుత్వ స్థలాలు ఎవరికి సంబంధించిన స్థలమనేది చేప్పల్చిన అవసరం రెవెన్యూ అధికారులకు ఎంతైనా ఉందన్నారు. ఆ స్థలం ఎవరిది అయినా సరే విచారించాలని కోరారు.అంతే కాకుండా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కు గ్రామ పంచాయతీ ఉన్నప్పటికీ నుండి పంచాయతీ పరిధిలో ఉండేదని మున్సిపాలిటీగా మారిన తరువాత రెవెన్యూ అధికారులు పార్కు కు సంబంధించిన స్థలం మాదని చెప్పడం సరైన పద్ధతి కాదని ఆ స్థలాన్ని మున్సిపాలిటీ కి అప్పగిస్తే అభివృద్ధి చేసి ఆ వార్డులో ఉన్న ప్రజలకి వాకింగ్, చిన్నారులు ఆటలు ఆడుకునేందుకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.అనంతరం నందికొట్కూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా వార్డులలో చేపడుతున్న సీసీ రోడ్లు, సిసీ డ్రైనేజీ పనులు స్థానిక కౌన్సిలర్ ల దృష్టికి తెలిపి ప్రారంభించాలన్నారు.

# ఛలో లంబసింగి

విశాఖపట్టణం, నవంబర్ 30, ఉమ్మడి విశాఖపట్నం మన్యంలో శీతాకాలం వచ్చిందంటే చాలు వర్షంలా కురుస్తున్న మంచుతో లంబసింగి , పాడేరు, అరకు ప్రాంతాలు అన్ని మంచు అందాలతో పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా ఆంధ్రా ఊటీ గా పిలవబడే మన్యం డిసెంబరు నుంచి జనవరి చివరి వరకూ చాలా చల్లటి వాతావరణం, మంచు దుప్పటి కప్పినట్టు కనిపిస్తుంది. ఈ మన్య ప్రాంతమంతా కూడా సముద్రమట్టానికి 3,600 అడుగుల ఎత్తులో ఉదయంచాలా చల్లగా వుంటుంది. శీతాకాలం వచ్చింది అంటే మన్యం ప్రాంతం అంతా కూడా సున్నా డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుంది. గిరిజన గ్రామాల్లో ఉదయం పదిగంటలైనా సరే సూర్యుడు మనకి కనిపించడం జరగదు.అంతేకాదు లంబసింగికి మరో ప్రత్యేకత కూడా ఉంది. తాజంగి రిజర్వాయర్ బోట్ షికార్ పర్యటికలను ఎంతగానో కట్టుకుంటుంది. లంబసింగి వచ్చే పర్యాటకలందరూ ఈ బోటు షికారు చేసి ఎంతో ఆనందిస్తున్నారు. ఐటీడీఏ , పర్యాటక ఆధ్వర్యంలో ఈ బోటు షికార్ నిర్వహించడం జరిగింది. ఒక్కో పర్యాటకులకు వంద రూపాయలు చొప్పున నిర్వాహకులు తీసుకోవడం జరుగుతుంది. 20 నిమిషాల పాటు తిరిగే ఈ బోట్ షికారు ఎంతో ఆహ్లాదంగా థ్రిల్లింగ్ ఉందంటున్నారు పర్యాటకులు.శీతాకాలం వచ్చిందంటే పెద్ద ఎత్తున వంజంగి కొత్తపల్లి వాటర్ ఫాల్స్ పాడేరు చూసేందుకు పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తూ ఉంటారు. మన్యం వచ్చే ప్రతి ఒక్కరికి తాజంగి రిజర్వాయర్ లో బోట్ షికారు చేసి మిగతా ప్రదేశాలకు వెళ్లి పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు.పాడేరు ఐటీడీఏ సహకారంతో పర్యాటక వికాస్ సభ్యులు తాజంగి రిజర్వాయర్ వద్ద అడ్వంచర్ టూరిజం(సాహస క్రీడలు) ఏర్పాటు చేశారు. జిప్‌లైన్, ఆర్చరీ, బంగీజంప్ తదితర క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది పర్యాటక వికాస్ ఒక్కో బోటు రూ.ఆరు లక్షలు వెచ్చించి బోటు నీ కొనుగోలు చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది.మూడు నెలలుగా పర్యాటక వికాస్ సభ్యులు రిజర్వాయర్‌లో బోటు షికార్ నిర్వహిస్తున్నారు. ఇది ఇలావుండగా తాజంగి రిజర్వాయర్ పరిధిలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో గిరిజన మత్స్యకారుల సంఘం నడుస్తున్నది. ఈ సంఘం పరిధిలోనున్న గిరిజన రైతులు రిజర్వాయర్‌లో చేపలు పెంచుకొని ఉపాధి కూడా పొందుతున్నారు.లంబసింగి వచ్చే పర్యాటకులకు టిఫిన్,టీ దుకాణాలతో పాటు రాత్రి పూట పడుకునేదుకు గుడారాలు అద్దెకివ్వడం, పర్యాటకులు కోరిక మేరకు వారికి కావాల్సిన భోజన సౌకర్యాలు అందించడం చేసస్తూ స్థానికంగా చాలా మంది ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ యువతకుకావలసిన గుడారాలు, ఫ్యామిలీకి సంబంధించిన గుడారాలు అందరికీ అన్ని రకాల సౌకర్యాలతో అందుబాటులో ఉంటున్నాయి.

# ఖాళీ అవుతున్న పల్లెలు...

కర్నూలు, నవంబర్ 30,పట్నం పోతాను మామ... పట్నం పోతాం మామ.... పల్లె ఇడిసి పొట్ట కూటి కోసం మేము పట్నం పోతాం మామ వినడానికి వింత అయినా కర్నూలుజిల్లాలోని బడుగు బలహీనవర్గాల కూలీల మాటలివి. కర్నూలు జిల్లా కోసిగి, సిరిగుప్ప , ఆస్పరితదితర ప్రాంతాల ప్రజలు వలస బాట పట్టారు. గత పదిహేను రోజుల జిల్లా నుంచి నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 10వేలకు పైగా కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లాయంటే ఇక్కడ జిల్లాలో ప్రజలు ఎంత దుర్భరమైన పరిస్థితిని అనుభవిస్తున్నారు అనేది అర్థమవుతోంది.దింతో చేసేదేమి లేక రైతులు వారితో పాటు కూలీలు సైతం వలస బాట పట్టారు. జిల్లాలో ముఖ్యంగా కోసిగిలో ఏ వీధి చూసిన తాళాలు వేసిన ఇళ్లే దర్శనమిస్తున్నాయి ఎటుచుసిన కాలి ఇల్లు, దుమ్ము పట్టి సగానికై పైగా పల్లెలు బోసిపోతున్నాయి. పిల్లలు కూడా చదువులు మానేసి తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లడంతో పల్లెలో ఉన్న బడులలో కూడా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇలా ప్రతి ఏడాది కోసిగి తదితర ప్రాంతాలలో వలసల పర్వం నిత్యం కొనసాగుతూనే ఉంది.ఎన్ని ప్రభుత్వాలు మారిన వీరి జీవన విధానం మాత్రం ఎంతకీ మారటం లేదు. పైగా ఉపాధి కల్పించాల్సిన కార్మికశాఖమంత్రి గుమ్మనూరు జయరాం మరియు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి కర్నూలు జిల్లాకు చెందిన వారే అయినా ఇప్పటి వరకు ప్రజలకు కనీసం ఎలాంటి భరోసా ఇవ్వలేకపోవడం అనేది ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది.అధికారుల మాటలు సైతం వారి ఆఫీసుల్లోని కుర్చీలకే పరిమితమయ్యాయి. ఇప్పటికావున అధికారులు ప్రజా ప్రతినిధులు మేల్కొని ప్రజలకు ఉపాధి కల్పించి వలసల పర్వం ఆపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# టీచర్లు.. ఇక క్లాసులకే...

విజయవాడ, నవంబర్ 30, ఆంధ్రప్రదేశ్‌లో టీచర్లకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపునిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వర్చువల్‌గా జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఒక్క ఎన్నికల విధులు మాత్రమే కాకుండా... బోధనేతల విధులు ఇక టీచర్లకు కేటాయించకుండా నిర్మయం తీసుకున్నారు. జనగణన వంటి వాటికి కూడా టీచర్ల సేవలు తీసుకోరు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరంగా ఉంచేలా వారి సర్వీసు రూల్స్‌కు సవరణ చేసే ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గవర్నర్ ఆమోదం తర్వాత ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుంది. తర్వాతి అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకు వస్తారు. బోధనేతర పనులు అంటే ఇక ఏ ఇతర పనినీ టీచర్లు చేయకూడదు. అప్పుడు సాధారణ పనులతో కీలకమైన ఎన్నికలు కూడా వారి నుంచి దూరమవుతాయి. సుదీర్ఘకాలంగా ఎన్నికలు అంటే తొలుత టీచర్లే గుర్తుకువచ్చేలా వారిని వినియోగించుకుంటున్నారు. ఓట్ల జాబితాల పరిశీలన నుంచి ఎన్నికల రోజు ఓటింగ్ వరకు వారే ఉంటారు. ఏపీలో ఉపాధ్యాయులు బోధనపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టేందుకు వీలుగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాది పొడవునా బోధనతో పాటు ఎన్నికలు, జనగణన, టీకాల పేరుతో బోధనేతర విధుల్లో బిజీగా ఉంటున్న వీరికి ఓ రకంగా ఊరట కల్పించే విషయం అనుకోవచ్చు. ఏపీలో విద్యాసంస్కరణల అమల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే జాతీయ విద్యావిధానం అమలుతో పాటు పలు విద్యాసంస్కరణల్ని అమలు చేస్తున్న ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై టీచర్లకు సంతోషపరుస్తోంది. చాలా కాలంగా వారు బోధనేతర విధుల పట్ల వ్యతిరకతతో ఉన్నారు. ప్రభుత్వానికి ఎలాంటి అవసరం వచ్చినా టీచర్లనే వినియోగించుకుంటూ ఉంటుంది. ఇలాంటి పనులన్నీ చేయడంతో ఇకవారికి విద్యార్థుల చదువు గురించి ఆలోచించే తీరిక లేకుండా పోతోంది. బోధనేతర పనుల వల్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ అసలు పనిచేసే అవకాశం లేకుండా పోతోంది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాజకీయ విమర్శలు వచ్చే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. టీచర్లకు ఎన్నికల విధులకు దూరం చేయడం లక్ష్యంగానే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విమర్శలు వచ్చే అవకాశం ఉంది.

## అనిల్ యాదవ్ కాంట్రవర్శీ ఆగినట్లేనా

నెల్లూరు, నవంబర్ 30, ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు వేరు. అక్కడి ప్రజల ఆలోచన తీరు వేరు. కులాలు గొడవలు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ మతాల విషయంలో మాత్రం ఆంధ్రప్రదేశ్ లో కొంత తక్కువేనని చెప్పాలి. బీజేపీ మతం పేరిట రాజకీయాలు చేయాలనుకుంటే అది ఏపీలో సాధ్యం కాదన్నది అందరికీ తెలిసిందే. ఎందుకంటే ఏపీలో ముస్లిం, హిందువులు దాదాపుగా కలసి ఉంటారు. ముస్లింలు ఉర్దూ కంటే తెలుగులోనే ఏపీలో ఎక్కువగా మాట్లాడతారు. తొలి నుంచి ఏపీలో ముస్లింలకు, హిందువులకు మధ్య వివాదాలు చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పుకోవాలి. కొన్ని నగరాల్లో తప్పించి గ్రామీణ ప్రాంతల్లో హిందూ, ముస్లింలు వర్గాలు సోదరుల్లా కలసి పోయి ఉంటారు. వారి పండగలకు వీరు వెళతారు. వీరి ఇంట కార్యక్రమాలకు వారు వెళతారు. అక్కడ పెద్దగా మత నినాదం వర్క్ అవుట్ కాదు. అందుకే మత ఘర్షణలు కూడా అతి తక్కువగానే జరుగుతుంటాయి. వర్గాలు తప్ప అక్కడ మతాల గొడవ తక్కువేనని చెప్పాలి. ఆలయంలో రథం తగులబడినా, దేవుడి విగ్రహాలు ధ్వంసమైనా అంత త్వరగా సెంటిమెంట్ పనిచేయదు. హిందూ దేవాలయాల్లోకి కూడా ముస్లిం సోదరులు వచ్చి వెళుతుంటారు. ఇటీవల మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయ్యప్ప మాల వేసుకుని ముస్లింల టోపీ ధరించారని బీజేపీ యాగీ చేసినా దానివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఏపీ పరిస్థితి వేరు. అక్కడి మనుషుల మధ్య బంధాలు వేరు. అందుకని బీజేపీ ఎంత ప్రయత్నించినా సెంటిమెంట్ రేపేందుకు కసరత్తులు చేసినా కుదరదు. అందుకే కపిల తీర్థం టు రామతీర్థం యాత్ర అంటూ బీజేపీ ప్రకటించి ఆ తర్వాత వెనక్కు తగ్గింది. ఆ తర్వాత ఆ యాత్ర ఊసే మరిచి పోయింది. ఎందుకంటే అటువంటి యాత్రలకు ఆంధ్రప్రదేశ్ లో పెద్దగా స్పందన ఉండదన్నది ఆ ప్రాంత వాసులకు తెలుసు.. అసదుద్దీన్ ఒవైసీ ఎన్నో రాష్ట్రాల్లో తన పార్టీ జెండాను ఎగురవేయగలిగాడు. కానీ ఏపీలో మాత్రం ఎంఐఎం కాలు మోపలేకపోయింది. ఎందుకూ అంటే అక్కడ అసద్ వెంట నడిచే ముస్లిం సామాజికవర్గం కంటే ఇతర పార్టీల వెంట నడిచే వారు ఎక్కువగా ఉంటారు. ఉదయం లేస్తే గ్రామాల్లో కలసి మెలసి ఉండే హిందూ ముస్లింలను విభజించడం సాధ్యం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాజకీయ విశ్లేషకులు సయితం చెబుతున్నారు. అందుకే బీజేపీ సెంటిమెంట్ పరంగా ఎన్ని ఫీట్లు చేసినా ఏపీలో ఫలితం పెద్దగా కన్పించదన్నది వాస్తవం. మరో రూట్లో వెళితేనే బీజేపీ బలోపేతం అవుతుంది తప్పించి మత పరమైన అంశాలను రెచ్చగొట్టి ఏపీలో ఓట్లు దండుకోవడం సాధ్యం కాకపోవచ్చు.

## ధాన్యం సేకరణలో కిరికిరి

విజయవాడ, నవంబర్ 30, (న్యూస్ పల్స్)ధాన్యం సేకరణలో ప్రభుత్వం కిరికిరి చేస్తోంది. అత్యధిక విస్తీర్ణంలో సాగైన వరి వంగడం గ్రేడింగ్‌లో మార్పులు చేస్తూ ఈ నెల 26న ఉత్తర్వులు జారీ చేసింది. 19 ఏళ్లుగా 'ఏ' గ్రేడ్‌గా సేకరిస్తోన్న ఎంటియు 1061 ధాన్యాన్ని కామన్ వెరైటీగా మార్పు చేసింది. ఆర్‌బికెలకు ఇచ్చిన ధాన్యం సేకరణ ఆప్షన్‌లో సార్టెక్స్, నాన్ సార్టెక్స్, కామన్ మూడు రకాలుగా గ్రేడింగ్ చేశారు. ఈ రకం ధాన్యాన్ని కామన్ ఆప్షన్లో నమోదు చేయాలని ఆర్‌బికెలకు తాజాగా ఈ నెల 26న ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. 'ఏ' గ్రేడ్ వెరైటీలకు క్వింటాలుకు రూ.2,060, కామన్ వెరైటీలకు రూ.2040 కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేడ్‌లో మార్పు చేయడంతో ఎంటియు 1061 రకం వంగడాన్ని సాగు చేసిన రైతులు క్వింటాలుకు రూ.20 వరకు నష్టపోను న్నారు. ఈ సీజన్లో వాతావరణం అనుకూలించడంతో ఈ రకం వంగడం అత్యధిక దిగుబడులను ఇస్తోంది. ఎకరానికి 28 క్వింటాళ్లకుపైగా దిగుబడులు వస్తున్నాయి. కామన్ వెరైటీగా నిర్ణయించడంతో ఎకరానికి రూ.560 వరకు రైతుల ఆదాయానికి గండిపడనుంది. కృష్ణా జిల్లాలో మొత్తం 3.96 లక్షల ఎకరాల్లో వివిధ రకాల వరి వంగడాలు సాగు చేశారు. ఎంటియు 1061 వంగడాన్ని అత్యధికంగా 2.50 లక్షల ఎకరాల్లో వేశారు. గ్రేడ్‌లో మార్పుతో ఈ రకం సాగు చేసిన రైతులు రూ.14 కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోనున్నారు. ఈ రకం ధాన్యాన్ని ఉమ్మడి గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో కూడా సాగు చేస్తున్నారు.వరి సాగు పెట్టుబడి వ్యయం భారీగా పెరిగిపోయింది. ఎకరానికి రూ.40 వేల వరకు ఖర్చవుతోంది. చీడపీడలను, అధిక వర్షాల సమయంలో ముంపు బెడదను తట్టుకుంటూ తక్కువ పెట్టుబడితోనే ఎంటియు 1061 వరి వంగడం అధిక దిగుబడులు ఇస్తోంది. 'ఏ' గ్రేడ్‌గా ఉండడంతో కామన్ వెరైటీల కన్నా అధిక ధర లభిస్తోంది.ఇతర వంగడాలతో పోలిస్తే సాగు ఖర్చు తక్కువగా ఉండడంతో 2003 సంవత్సరం నుంచి రైతులు అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ సీజన్లో ధాన్యం సేకరణ ప్రారంభమైన పది రోజుల తర్వాత ఈ రకం వంగడాన్ని కామన్ వెరైటీకి మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో, భవిష్యత్తులో ఈ రకం వరగడం సాగుపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారు. ఎయిడ్స్ మహమ్మారిని మానవ సమాజం నుంచి పారదోలేందుకు ఏకైక మార్గం... అవగాహన. స్త్రీపురుషుల సంభోగంలో "రక్షణలేని సెక్స్" (సేఫ్టీలెస్ సెక్స్), ఇంజక్షన్ల వల్ల ఈ వ్యాధి సోకుతుందని నిర్ధారించారు. అందువల్ల దీన్ని అరికట్టేందుకు ప్రధానంగా ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని ఐరాస నిర్ణయించింది. అందుకోసమే డిసెంబరు ఒకటిని "ప్రపంచ ఎయిడ్స్" దినోత్సవంగా జరుపుతున్నారు. ప్రపంచంలో ఉన్న మారుమూల ప్రాంతం వాసులకు సైతం ఎయిడ్స్ అవగాహన కల్పించాలన్నదే ఈ దినోత్సవ ప్రత్యేకత. గత 1988 సంవత్సరం నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ అంటే... హెచ్ఐవీ అనేది ఓ రకం వైరస్. ఇది క్రమేణా ఎయిడ్స్‌గా రూపాంతరం చెందుతుంది. సాధారణంగా ఒక వ్యక్తి శరీరంలో వ్యాధి నిరోధక కణాలు (సెల్స్) ఉంటాయి. ఇవి ప్రతి లీటరు రక్తంలో 500 నుంచి 1500 వరకు ఉంటాయని వైద్య శాస్త్రం పేర్కొంటుంది. అయితే.. హెచ్ఐవీ సోకిన రోగికి వీటి శాతం గణనీయంగా అంటే.. 200 మేరకు తగ్గిపోతాయి. అందువల్ల ఆ రోగి శరీరంలో వ్యాధి నిరోధక శక్త తగ్గిపోవడంతో వైరస్ ఎయిడ్స్ వ్యాధిగా మారుతుంది. 15-48 వయస్సు వారే అధికం...మన దేశంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్న వారిలో ఎక్కువగా 15 నుంచి 48 సంవత్సరాల లోపు వారే ఉండటం ప్రధానంగా ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా.. ప్రతి వంద మంది గర్భిణీల్లో ఒకరికి హెచ్ఐవీ లక్షణాలు ఉన్నట్టు వైద్య పరీక్షలు ధృవీకరిస్తున్నాయి. అలాగే.. ఇటీవలి కాలంలో ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో 14-24 సంవత్సరాల యువతీ యువకులు ఉన్నారని వెల్లడైంది. ఇందుకు ప్రధాన కారణం విచ్చలవిడి శృంగారమని తేలింది.

# వైసీపీలో పొలిటికల్ గేమ్



విజయవాడ, నవంబర్ 30,పొలిటికల్ గేమ్‌లో అధికార వైసీపీ ఎప్పుడు ముందే ఉంటుందని చెప్పవచ్చు. రాజకీయ వ్యూహాలు వేసి..ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చూపించి ప్రత్యర్థులని దెబ్బకొట్టడంలో జగన్ వేరు. అదే తరహాలో తమ ప్రత్యర్థి పార్టీ అయిన టీడీపీని దెబ్బకొట్టడానికి మూడు రాజధానుల వ్యూహంతో ఎప్పటినుంచో గేమ్ నడిపిస్తూనే ఉంది. టీడీపీ ఏమో అమరావతితో ముందుకెళుతుంటే..వైసీపీ మూడు రాజధానులని తీసుకొచ్చింది.దీని ద్వారా మూడు ప్రాంతాల్లో అభివృద్ధి అని వైసీపీ పైకి చెబుతుంది గాని..అసలు స్ట్రాటజీ వచ్చి..ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాజకీయ లబ్ది పొందడం. రాజకీయాలు తెలిసిన ప్రతి ఒక్కరికీ ఈ మూడు రాజధానుల కాన్సెప్ట్ ఏంటి అనేది అర్ధమవుతుంది. కాకపోతే కోర్టులో ఎదురుదెబ్బలతో మూడు రాజధానుల బిల్లుని వెనక్కి తీసుకుని,మళ్ళీ కొత్త బిల్లుతో రావడానికి చూస్తుంది. ఈ లోపు రాజకీయంగా లబ్ది పొందడానికి అధికారపార్టీఅయిఉండికూడామూడురాజధానుల ఉద్యమం అని మొదలుపెట్టింది.ఇప్పటికే విశాఖలో విశాఖ గర్జన అంటూ జేఏసి పేరుతో వైసీపీ ర్యాలీ నడిచింది. వైసీపీ శ్రేణుల్లు ఈ ర్యాలీని వియవంతం చేశాయి గాని ..ప్రజలు ఎలా తీసుకున్నారనేది క్లారిటీ లేదు. అదే తరహాలో కర్నూలులో న్యాయ రాజధాని కోసమని పోరాటాలు మొదలుపెట్టింది. రాయలసీమ గర్జన పేరుతో డిసెంబర్ 5న సభకు ప్లాన్ చేస్తున్నారు. జేఏసి పేరుతో కాకుండా డైరక్ట్ వైసీపీ ఈ కార్యక్రమాన్ని చేస్తుంది.అంటే ఇక్కడ కూడా మూడు రాజధానులకు మద్ధతు పెంచాలని చూస్తున్నారు.తాజాగా సుప్రీం కోర్టులో మాత్రం జగన్ ప్రభుత్వ తరుపున న్యాయవాది హైకోర్టు అమరావతిలోనే ఉంటుందని కోర్టుకు విన్నవించారు. దీంతో కర్నూలుకు హైకోర్టుని ఎలా తీసుకొస్తారనేది పెద్ద ప్రశ్న. పైకి కర్నూలులో హైకోర్టు అని చెప్పి..అక్కడి ప్రజలని రాజకీయం గేమ్‌తో ట్రాప్ చేయాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మరి వైసీపీ ట్రాప్‌లో ఓటర్లు పడతారో లేదో చూడాలి.ఇరువర్గాలకు షాకిచ్చిన సుప్రీం రాజధాని అమరావతిని కాదని..మూడు రాజధానులని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చి..అది చట్టబద్దంగా చెల్లదని తెలుసుకుని ఆ బిల్లుని ఉపసహరించుకున్న విషయం తెలిసిందే. ఇక దీనిపై హైకోర్టు కూడా సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే..ఈ ఏడాది మార్చి 3న..రాజధానిని మార్చే హక్కు అసెంబ్లీకి లేదని, అలాగే అమరావతి భూములని మార్టిగేజ్ చేయడం, థర్డ్ పార్టీకి అమ్మడం లాంటివి చేయకూడదని, ఇక అమరావతిలో రాజధానిని 6 నెలల్లో అభివృద్ధి చేయాలని, రైతుల ప్లాట్‌లని 3 నెలల్లో ఇవ్వాలని, అలాగే అభివృద్ధి చేయాలని, రాజధాని ప్రాంతంలో నెలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పి హైకోర్టు తీర్పు ఇచ్చింది.అయితే తీర్పు ఇచ్చిన ఆరు నెలలకు ఏపీ ప్రభుత్వం సుప్రీంకు వెళ్ళి..హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరింది. కానీ సుప్రీం కోర్టు కొన్ని అంశాలపైనే స్టే ఇచ్చింది. అవి ఏంటంటే ఆరు నెలల్లో రాజధాని అభివృద్ధి, మూడు నెలల్లో రైతుల ప్లాట్లు అభివృద్ధి, నెలలో మౌలిక సదుపాయాలుకల్పించడంఅంశాలపై స్టే ఇచ్చి..తుది విచారణని 2023 జనవరి 31కువాయిదావేసింది.సుప్రీంతీర్పుపై ఎవరికి వారు కొత్త అర్ధాలు చెప్పుకుంటు న్నారు. వైసీపీ అనుకూల మీడియా ఏమో ఏపీ ప్రభుత్వానికి ఊరట అని, అమరావతికి షాక్ అన్నట్లు కథనాలు వేస్తుంది. ఇస్తూ టీడీపీ అనుకూల మీడియా ఏమో..జగన్ ప్రభుత్వానికి షాక్ అని కథనాలు ఇస్తుంది. కానీ ఇందులో వాస్తవాలు చూస్తే..ఇరువురికి షాక్ ఇచ్చినట్లే అని చెప్పొచ్చు. కాకపోతే ఈ అంశంపై వైసీపీ కాస్త అత్యుత్సాహం ప్రదర్శించినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే స్టే ఇచ్చింది..ఫలానా గడువుల్లోపు పూర్తి చేయాల్సి ఉన్న రాజధాని అభివృద్ధి, రైతుల ప్లాట్లు అభివృద్ధి, ప్లాట్లు పంపకాల విషయంలో స్టే ఇచ్చింది. కేవలం హైకోర్టు గడువు పెట్టడంపైనే స్టే ఇచ్చింది. రాజధాని అభివృద్ధి చేయవద్దని కాదు, ప్లాట్లు అభివృద్ధి చేయవద్దని కాదు.అలాగే అన్నిటికంటే ముఖ్యమైనది..ప్రభుత్వం కోరిన విషయం వచ్చి..రాజధానిని మార్చే హక్కు అసెంబ్లీకి లేదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం స్టే కోరింది. కానీ సుప్రీం కోర్టు స్టే ఇవ్వలేదు. అమరావతే ఏకైక రాజధాని అని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పూర్తిస్థాయిలో స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సీఆర్డీయేలో కొన్ని నిబంధనలు ఉన్నాయని, భూములిచ్చిన రైతులతో చట్టబద్ధమైన ఒప్పందం కుదుర్చుకున్నారని, దానిపై నిధులు వెచ్చించారని, ప్రజాధనం, ప్రజా విశ్వాసం, రాజ్యాంగం, నైతికత వంటి వాటిని కలిసికట్టుగా పరిశీలించాలి

# తొలి తెలుగు స్వతంత్ర నాటకకర్త ధర్మవరం రామకృష్ణమాచార్యులుడా మూల మల్లికార్జున రెడ్డి



కడప తెలుగు సాహిత్య చరిత్రలో స్వతంత్ర నాటక రచనకు నాంది పలికి తొలి స్వతంత్ర నాటకకర్తగా, తెలుగు నాటక రంగ చరిత్రలో 'ఆంధ్రనాటక పితామహుడు'గా సుస్థిర స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి ధర్మవరం రామకృష్ణమాచార్యులని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం ఉదయం ప్రసిద్ధ నాటకకర్త, దర్శకుడు, నటుడు ధర్మవరం రామకృష్ణమా చార్యులు 111వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా.మూల మల్లికార్జునరెడ్డి, సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా ధర్మవరం రామకృష్ణమాచార్యులు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం రామకృష్ణమాచార్యులు 1853లో అనంతపురంజిల్లా ధర్మవరంలో జన్మించి, బళ్ళారిలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నారని అన్నారు. నాటక కర్తగా, దర్శకునిగా, నటునిగా నాటక రంగానికి ఎనలేని సేవచేసిన రామకృష్ణమాచార్యులు తన 20వ ఏటనే స్వతంత్ర రచనకు పూనుకొని 1886లో 'చిత్రనళీయం' అనే స్వతంత్ర నాటకాన్ని రాశారని పేర్కొన్నారు. ఆ రోజుల్లోనే నాటక ప్రదర్శనలకోసం 'సరసవినోదిని సభ'ను ఏర్పాటు చేసి ఎన్నో నాటకాలను ప్రదర్శింపజేశారని అన్నారు. రామకృష్ణమాచార్యులు మొత్తం 29 నాటకాలను రచించారని, అందులో 14 నాటకాలు ముద్రింపబడి మిగిలిన 15 నాటకాలు అముద్రితాలుగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. 1910లో హైదరాబాదు నగరంలో 'సరసవినోదిని సభ'వారు ధర్మవరంవారి నాటకాలను ప్రదర్శిస్తుండగా ఆ కార్యక్రమానికి వచ్చిన గద్వాల్ మహారాజు ఆ నాటకాలను చూసి ఆనందించి ఒక బృహత్కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 'ఆంధ్ర నాటక పితామహ' బిరుదుతో రామకృష్ణమాచార్యులను గౌరవించారని అన్నారు. 1886లో ముద్రింపబడిన చిత్రనళీయం, 1886లో ప్రదర్శింపబడిన స్వప్నానిరుద్ధము, 1896లో ముద్రింపబడిన బృహన్నల, 1896లో వచ్చిన వరూధిని, 1905లో ముద్రింపబడిన యుధిష్ఠిర యౌవరాజ్య పట్టాభిషేకం, 23.05.1910న ప్రారంభించి 25.5.1910న కేవలం మూడు రోజుల్లో పూర్తిచేసిన హరిశ్చంద్ర, 1911లో ముద్రింపబడిన రాజ్యాభిషేకం, 1914లో ముద్రింపబడిన సావిత్రీ చిత్రాశ్వం, 1916లో ముద్రింపబడిన అభిజ్ఞానమణిమంతం, అనంతరం ముద్రింపబడిన ఉపేంద్రవిజయం, పాదుకాపట్టాభిషేకం, ప్రమీలార్జునీయం, పాంచాలీ స్వయంవరం, అజామిళ, చిరకారి, ప్రహ్లాద, మోహినీరుక్మాంగద, సుగ్రీవ పట్టాభిషేకం, విషాదసారంగధర, రోషనారా శివాజి, ముక్తావళి వంటి నాటకాలు ప్రదర్శింపబడి ప్రేక్షకాదరణ పొందాయని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ తెలుగులో విషాదాంత నాటకాలకు ధర్మవరం రామకృష్ణమాచార్యులే ఆద్యులని, ఆయన తన 'విషాద సారంగధర'తో దానికి నాంది పలికారని అన్నారు. ఆయన ఒంటిమిట్ట కోదండ రామాలయ పునరుద్ధారకులు, మహాకవి వావిలికొలను సుబ్బారావు రచించిన రామాయణ కావ్యావిష్కరణ సభకు అధ్యక్షత వహించి, ఆయనను 'ఆంధ్రవాల్మీకి' బిరుదుతో సత్కరించారని అన్నారు. గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ ధర్మవరం రామకృష్ణమాచార్యులు వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ అవధానాలు కూడా చేశారని, నిరంతర అధ్యయనశీలి అని, జ్యోతిషశాస్త్రంలోనూ దిట్ట అని అన్నారు. పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో మొట్టమొదట నాటక అంకాల్లో రంగాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అని అన్నారు. కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ రామకృష్ణమాచార్యులు స్వాతంత్ర్యోద్యమ భావాలను తన నాటకాల్లో చొప్పించి ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, పాఠకులు రాజేష్‌బాబు, రాజశేఖర్, రెడ్డయ్య, సుబ్బారెడ్డి, సురేంద్ర, నరేష్, మధుసూదన రెడ్డి, ప్రసాద్, రంగా, శివ, సాయిరామ్, అమృత్‌రాజ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లి సిఐటియు నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఓబులవారి పల్లె నవంబర్ 30:అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేటలో మంగళవారం సాయంత్రం సుధాకర్ హోటల్లో, రమాదేవి అధ్యక్షతన, సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ప్రజాతంత్ర ఉద్యమ బాధ్యులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, పి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సిహెచ్. చంద్రశేఖర్ ఏ. రామాంజనేయులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిఐటియు మండల కమిటీని ఏకగ్రీనుకున్నారు. అధ్యక్షులుగా టి .రాధాకుమారి, ప్రధాన కార్యదర్శిగా, కే. రమణ, కోశాధికారి, టి. ప్రభావతి, నారదాసు సుబ్బరాయుడు, మోడీ ప్రసాద్, ఎన్. రమాదేవి, కె. కేశవులు ఎన్ శివశంకర్, జ్యోతి పెంచలయ్య,సహాయ కార్యదర్శులుగా, పుల్లగంటి శ్రీనివాసులు, దార్ల సుధాకర్, జి .అంకయ్య బాబు, ఎం వెంకటసుబ్బయ్య, డి, శంకర్రాజు, ఈ సుబ్రహ్మణ్యం. కమిటీ సభ్యులుగా పి గీత, కే లక్ష్మీదేవి, వై మణెమ్మ. చౌడవరం



సుదర్శన్ బాబు, పి సురేంద్ర, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చంద్రశేఖర్ ప్రకటించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, పంది కాళ్ళ మణి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం జయరామయ్య, చిట్వేలు మండలం సిఐటియు అధ్యక్షులు కొత్త నాని, పాల్గొన్నారు. ఏపీఎండీసీ కార్మికులు చేస్తున్న సమాన పనికి సమాన వేతనం, ఆందోళనకు మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీఎండిసి ప్రైవేటీకరణ ఆలోచన విర్మించుకోవాలని, మూసివేసిన 200 బరైటీస్ మిల్లులు తెరిపించాలని, క్రసింగ్ఆర్డర్, స్థానిక మిల్లులకు ఇచ్చి స్థానికులకు ఉపాధి కల్పించాలని తీర్మానించారు.

## నర్సరీల నిర్వహణపై శిక్షణ

జయశంకర్ భూపాలపల్లి మహదేవపూర్ మండలంలోని గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లకు , పంచాయతీ కార్యదర్శులకు మరియు వివిధ గ్రామపంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేయుచున్న వనసేవకులకు నూతనంగా నర్సరీలను ఏర్పాటు చేయుటలో తీసుకోవలసిన చర్యలపై బుధవారం కుదురుపల్లి నర్సరీ వద్ద ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయనైనది. శిక్షణ సందర్భంగా వణబ జీజూనీ రవేష్ గారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేయుటకు ముందస్తుగా ల్యాండ్ చదును చేయాలని తదుపరి శుద్ధమైన ఎర్రమట్టిని నర్సరీ పని ప్రదేశమునకు తరలించాలని ఆ తరువాత పశువుల పేడ, యూరియా వాటితో సేంద్రీయ ఎరువును ఎర్రమట్టిలో కలిపి తరువాత పాలిథిన్ బ్యాగులలో నింపవలసి ఉంటుంది. ఆ తరువాత విత్తనాలను పాలిథిన్ బ్యాగులలో నాటి నర్సరీలను పెంచవలసి ఉంటుంది . ఈ విధంగా ప్రతి ఒక్క నర్సరీలో టార్గెట్ మేరకు మొక్కలను పెంచాలని జూన్ మాసంలో వర్షాలు ప్రారంభం కాగానే ఇట్టి నర్సరీలలో పెంచిన మొక్కలను వివిధ గ్రామపంచాయతీలో హరితహారం కార్యక్రమం కింద నాటులకు అందించటంకి గాను మొక్కలను సిద్ధంగా ఉంచాలని తెలిపినారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ , ఈజీఎస్ ఏపిఓ రవేష్ సాంకేతిక సహాయకులు ప్రశాంత్, కిరణ్ వివిధ గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, వన సేవకులు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పా రావు వర్ధంతి

విశాఖపట్నం మహాకవి గురజాడ అప్పారావు 107వ వర్ధంతి విశాఖలో ఘనంగా నిర్వహించారు. విశాఖలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గురజాడ చిత్రపటానికి వివిధ అభ్యుదయవాదులు, సాహితీవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శర్మ మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన గేయం ద్వారా దేశానికి కావలసింది ఏమిటో ఆనాడే చెపితే... దానికి భిన్నంగా ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారం కోసం మతవి ద్వేషాలను రెచ్చగొట్టడం చేస్తున్నా రన్నారు. బిజెపి ప్రభుత్వానికి రాజ్యాం గం అన్న, ప్రజాస్వామ్యం అన్న గౌరవం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వాలంటే గురజాడ అప్పారావు స్ఫూర్తి అవసరమన్నారు.

## నవయుగ వైతాళికుడు గురజాడ

ప్రధాన ఉపాధ్యాయులు పద్మావతమ్మ

డోన్ డోన్ పాతపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన గురుజాడ అప్పారావు గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.లో,ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి, దేవేంద్రప్ప మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా రాయవరం నందు జన్మించిన గురజాడ అప్పారావు గారు కన్యాశుల్కం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ లాంటి మంచి నాటికలను రచించి ప్రదర్శించిన మహాకవి. బాల్యవివాహాలను నిలువరించి, మూఢనమ్మకాలను పారద్రోలి, సాంఘిక పరివర్తన లో మార్పులు చేసిన వ్యక్తి అని కీర్తించారు.నేటికి ఆయన రాసిన గేయం దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా, వట్టి మాటలు కట్టి పెట్టోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్ అనే గేయం ప్రేక్షకాదరణ పొందిందన్నారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటాడు..ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివ ప్రసాద్, వెంకట రమణ, చంద్రశేఖర్ గౌడ్, అల్లిపీరా, శ్రీనివాసులు, లక్ష్మి కాంతరెడ్డి,సురేష్,సుభాన్, మధుసూదన్ రెడ్డి, మద్దిలేటి,రాధ, సంజీవరెడ్డి రమేష్ భాను ప్రకాష్ రెడ్డి, సుబ్బారాయుడు, లక్ష్మి ప్రభావతి, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## దద్దరిల్లిన ఆక్వా రైతు ఆక్రందన

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జనసేన పార్టీ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో ఆక్వా రైతుల ర్యాలీ నిర్వహించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించాలని, చెరువులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అమలాపురం గడియార స్థంభం సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రైతులతో జనసేన నాయకులు కార్యకర్తలు పాదయాత్ర చేసారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలోని జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రొయ్యల రైతులకు విద్యుత్ సబ్సిడీతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని, రొయ్యల మేత ధరలు తగ్గించడంతో పాటు ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేసారు. రొయ్యల కొనుగోలు దారులు సిండికేట్ అయ్యి రొయ్యల ధరలు తగ్గించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## నరసాపురం గ్రామ శివారులో పెద్ద పులి సంచారం కలకలం

రంపచోడవరం (ఏజెన్సీ) నరసాపురం గ్రామ శివారులో పెద్ద పులి సంచారం కలకలంరేపింది. వాట్సప్ లో పులి సంచారం అంటూ వచ్చిన వదంతులు పై అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు పర్యటించారు. కన్నారం సమీపంలోని పాద ముద్రలను గుర్తించారు. పాద ముద్రలు కొలతలు ప్రకారం చిరుత లేదా మరేదైనా కావచ్చని అనుమానిస్తున్నారు. పాద ముద్రలు ప్రకారం తల్లి,పిల్ల రెండుగా ఉన్నట్లు గుర్తించారు. కన్నారం శివారు నుండి ఆముదాల బంధ శివారు వరకు నడిచి వెళ్లినట్లుగా నిర్ధారించారు. పాద ముద్రలను అటవీ పరిశోధన కార్యాలయానికి పంపి,వచ్చిన రిపోర్ట్ ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడిస్తామని సూదికొండ అటవీ రేంజ్ అధికారి కరుణాకర్ అన్నారు.

## సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

- పల్లెలన్నీ పచ్చదనంతో విరాజిల్లాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యం...

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రామగుండం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం అంతర్గాం మండలం ఎల్లం పల్లి గ్రామ పంచాయితీ భవనానికి 8.80 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలన్నీ పచ్చదనంతో విరాజిల్లాలని పల్లే ప్రగతి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతున్నారని అన్నారు. రైతుల కష్టాలు తీర్చి రైతుల కన్నీళ్లు తుడిచిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక బిజేపి పార్టీ చిచ్చులు పెట్టేందులు ప్రయత్నాలు చేస్తున్నరని అన్నారు. సిఎం కేసీఆర్ పాలనకు విచ్ఛినం చేసేందుకు మతవిద్వేశాలను బిజేపి రెచ్చగొట్టుతుందన్నారు.

# విద్యా దీవెన 43,707 మంది విద్యార్థులకు సంబంధించి- 38,673 మంది తల్లుల ఖాతాలలో రూ.25.61 కోట్లు జమ



**- జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్**

నంద్యాల :-జిల్లాలో నాలుగవ విడత జగనన్న విద్యా దీవెన కింద 2022 జులై?సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి 43,707 మంది విద్యార్థులకు గాను అర్హులైన 38,673 మంది తల్లుల ఖాతాలలో రూ.25.61 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసారని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి బహిరంగ సభ వేదిక నుంచి 4వ విడత జగనన్న విద్యా దీవెన పథకం సంబంధించి 2022 జులై?సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించే కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా జీవన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజుల మొత్తాలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. ఈ పథకం కింద ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే అర్హులైన పేద విద్యార్థులు కళాశాలలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోందన్నారు. కాలేజీల్లో జవాబుదారీతనం పెరిగేలా, విద్యార్థుల తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తూ, తల్లుల సాధికారతకు పట్టం కడుతూ నేరుగా వారి ఖాతాల్లోనే రాష్ట్ర జమ చేస్తోందన్నారు.ఇందులో ఎస్ సి సంక్షేమం కింద 10,639 మంది విద్యార్థులు ఉండగా, 9,394 మంది తల్లి ఖాతాలల్లో 5.53 కోట్లు, ఎస్ టి సంక్షేమం కింద 1417 మంది విద్యార్థులు× ఉండగా, 1129 మంది తల్లి ఖాతాలల్లో 0.77 కోట్లు, బిసి సంక్షేమం కింద 17,099 మంది విద్యార్థులు ఉండగా, 15,009 మంది తల్లి ఖాతాలల్లో 9.81 కోట్లు, ఈబిసి కింద 4,826 మంది విద్యార్థులు ఉండగా, 4,420 మంది తల్లి ఖాతాలల్లో 4.06 కోట్లు, ముస్లిం మైనారిటీ కింద 6,808 మంది విద్యార్థులు ఉండగా, 5,985 మంది తల్లి ఖాతాలల్లో 3.64 కోట్లు, కాపు సంక్షేమం కింద 2,824 మంది విద్యార్థులు ఉండగా, 2,652 మంది తల్లి ఖాతాలల్లో 1.74 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ కింద 94 మంది విద్యార్థులు ఉండగా, 84 మంది తల్లి ఖాతాలల్లో 0.06 కోట్లు వెరసి మొత్తం 43,707 మంది విద్యార్థులకు గాను అర్హులైన 38,673 మంది తల్లుల ×ఖాతాలలో రూ.25.61 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులను అభ్యసించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద 2022 జులై?సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి 43,707 మంది విద్యార్థులకు గాను అర్హులైన 38,673 మంది తల్లుల ఖాతాలలో రూ.25.61 కోట్ల మెగా చెక్కును సంబంధిత విద్యార్థులు, తల్లులకు జిల్లా కలెక్టర్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చింతామణి, వివిధ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# నేర పరిశోధనలో ప్రతిభ

**--ఇద్దరు దొంగలు అరెస్టు.**
**ఎస్పీ రఘువీరారెడ్డి**



నంద్యాల :- నంద్యాల జిల్లా లో వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన పలు దొంగతనం కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరచిన పోలీసు సిబ్బందిని ఎస్పీ రఘువీరారెడ్డి అభినందించారు. జిల్లాలో దొంగ తనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసామని తెలిపారు వారి వద్ద నుంచి 12 మోటార్ సైకిళ్లలో 06 బుల్లెట్ వాహనాలు మరియు 06 మోటార్ సైకిళ్లు, 15 స్కూటీలు, 01 బొలెరో వాహనము స్వాధీనము వాటి మొత్తము విలువ సుమారు 20,43,000/-ఈ కేసులో చాకచక్యముగా వ్యవహరించి చోరీకి పాల్పడిన వారిని పట్టుకోవడములో ప్రతిభ చూపించిన పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ రఘువీరారెడ్డి. రెండు పోలీసు స్టేషన్ ల పరిధిలో మరియు కడప జిల్లాలో బైక్ లు మరియు బొలెరో వాహనాల చోరీలకు అలవాటుపడ్డ ఇద్దరు దొంగతనాలకు పాల్పడుతున్న చెంగల్పట్టు నీలకంఠం కళ్యాణ చక్రవర్తి., వయస్సు: 46 సం,తండ్రి పేరు చెంగల్పట్టు రాజాచారి నీలకంఠం, బొంతల వీధి నంద్యాల. చిక్కొండ కురువ అర్జున్, వయస్సు: 33 సం, తండ్రి వెంకటేశ్వర్లు,నందికొట్కూర్ టౌన్. డిజీపీ కేవి రాజేంద్ర నాథ్ రెడ్డి గారు మరియు డి ఐజీ సెంథిల్ కుమార్ గారి సూచనల మేరకు నంద్యాల జిల్లా గౌరవ శ్రీ రఘువీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నంద్యాల డీఎస్పీ శ్రీ మహేశ్వర్ రెడ్డి గారి ఆద్వర్యం లో నంద్యాల 1 టౌన్ సీఐ బి ఆర్ .కృష్ణయ్య, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , నంద్యాల 1 టౌన్ ఎస్సై పి.సుబ్బరామి రెడ్డి , బండి ఆత్మకూరు ఎస్సై టి . బాబు మరియు సిబ్బంది వారికి మంగళవారం నాడు రాబడిన సమాచారము మేరకు నంద్యాల టౌన్ చెరువుకట్ట టి జంక్షన్ దగ్గర, పై న తెలిపిన ముద్దాయిలను పట్టుకొని వారిని విచారించగా వారు నంద్యాల టౌన్ పార్క్ రోడ్డులో 25.11.2022 వ తేది రాత్రి''బజాజ్ పల్సర్ దొంగతనము చేసి, అమ్ముకొనుటకు పోతుండగా వారిని పట్టుకొని బైకు ను స్వాధీన పరచు కోవడమైందని తెలిపారు . విచారణలో భాగముగా వారు నంద్యాల 1 టౌన్, నంద్యాల 2 టౌన్, కడప ఎఎ టౌన్ పరిధిలలో ఒక బోలెరో వాహనము మరియు "29" మోటార్ సైకల్స్ మరియు కొన్ని బోలేరో వాహనములను స్వాధీనం చేసుకున్నారు . పైన పట్టుబడిన వాహనములతో పాటు మరియు 26 మోటార్ సైకిల్స్ ను మరియు బోలెరో వాహనమును ఇద్దరు ముద్దాయిల ఇండ్ల వద్ద మరియు వారు అమ్మిన వారి వద్ద అనగా నంద్యాల, నందికొట్కూరు టౌన్ ఇతర గ్రామాలలో ముద్దాయిలు అమ్మిన వారివద్ద నుండి వాహనాలను స్వాధీనపరచుకొని 29.11.2022 వ తేది రాత్రి 9.00 గంటలకు అరెస్ట్ చేయడమైనదని తెలిపారు . పైన తెలిపినా ముద్దాయిలు ఎక్కువగా రాత్రీ పూట నంద్యాల టౌన్ అంతటా తిరుగుతూ తాళాలు ఉంచి మరచిపోయిన మోటార్ సైకిల్స్ లేదా వారి వద్ద ఉన్న మారు తాళము చెవి ద్వారా మోటార్ సైకిల్స్ లను స్టార్ట్ చేసి తీసుకెళ్లడము మరియు మోటార్ సైకిల్ యొక్క ఎలక్ట్రిక్ వైరింగ్ కనెక్షన్ తీసివేయడము ద్వారా స్టార్ట్ చేసి దొంగతనము చేసి వాటి యొక్క నెంబర్ ప్లేట్ లను ట్యాంపరింగ్ చేసి కొన్ని మోటార్ సైకిల్స్ తక్కువ రేటుకు అమ్మడము జరిగింది. ఈ 28 చోరీ కాబడిన వాహనాలలో 24 కేసులు ఇదివరకే నంద్యాల 1 టౌన్ లో 14 కేసులు, నంద్యాల 2 టౌన్ లో 9 కేసులు మరియు కడప 2 టౌన్ లో 1 కేసు నమోదు చేయడము జరిగినది. మిగతా నాలుగు చోరీ కాబడిన వాహనాలకు సంబందించి నంద్యాల 1 టౌన్ కు సనీబంధించినవి గా గుర్తించడము జరిగినది.

# ఆట పోటీల్లో పోటీతత్వం ఉండాలి

**సర్పంచ్ శిల్పా రెడ్డి వైసీపీ నాయకులు గురునాథ్ రెడ్డి**




కౌతాళం :ఆట పోటీలో పోటి తత్వం ఉండాలని ఆటపోటీల్లో పాల్గొన్నా వారికి తల్లిదండ్రులు ప్రోత్సాహం చూపాలని వైసీపీ సర్పంచ్ శిల్పా రెడ్డి, వైసీపీ నాయకులు గురునాథ్ రెడ్డి, ఎంపీటీసీ సౌభాగ్య భర్త జయపాల్ పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాపూరం హైస్కూల్ విద్యార్థులును అభినందనలు తెలిపారు. ఏపీ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలకు సంబంధించి త్రో బాల్ గేమ్ నందు అండర్ 14 అండర్ 17 బాల బాలికల విభాగంలో నంద్యాలలో జరిగిన త్రో బాల్ గేమ్ నందు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన బాపురం హైస్కూల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అండర్ 14 బాలుర విభాగం నుండి సురేష్ 9బిష్ట్ర క్లాస్.అండర్ 14 బాలికల విభాగం నుండి రూక్సన 8 బిష్ట్ర క్లాస్. అండర్ 17 బాలుర విభాగం నుండి రవి 10బిష్ట్ర క్లాస్ . క్రీడాకారులు ఎంపికైనారని బాపురం హై స్కూల్ పిడి.జి. ఆనంద్ తెలియజేసినారు. ఎంపికైన క్రీడాకారులను బుధవారము బాపురం హైస్కూల్లో హెచ్చెమ్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది. అభినందించిన వారిలో హై స్కూల్ హెడ్మాస్టర్ స్వప్న ఆనంద్ పీడీ. సర్పంచు శిల్పా రెడ్డి వైసీపీ నాయకులు గుర్నాథ్ రెడ్డి జైపాల్ ఎస్ఎంసి చైర్మన్ రామలింగప్ప పిఎస్ హెచ్ఎం అహమ్మద్ కన్నడ టీచర్ కళ్యాణి నారాయణ రెడ్డి వాలంటీర్ మౌలా మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# జక్కన్న టాస్క్ కంప్లీట్ చేసినట్టేనా?

రాజమౌళి గత కొన్ని రోజులుగా తను తెరకెక్కించిన ఎలాగైనా ఆస్కార్ అకాడమీ అవార్డుల రేసులో నిలపాలని లాబీయింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో సంచలనాలు సృష్టించిన ఈ మూవీని రీసెంట్ గా జపాన్ లో రిలీజ్ చేశారు. అక్కడ ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ రామ్ చరణ్ లతో కలిసి రాజమౌళి జపాన్ వెళ్లడం.. అక్కడ ప్రమోట్ చేయడం.. అక్కడి మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడటం తెలిసిందే. హీరోలు రామ్ చరణ్ ఎన్టీఆర్ జపాన్ ప్రేక్షకుల క్రేజ్ చూసి వారితో కలిసి సందడి చేశారు.దీనికి సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట వైరల్ కావడం తెలిసిందే. జపాన్ లో అత్యధిక థియేటర్లలో విడుదలైన ఈ మూవీకి అక్కడి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ 'బాహుబలి' రికార్డుల్ని తిరగరాసి సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'ముత్తు' రికార్డుపై కన్నేసింది. ప్రస్తుత జోరుని బట్టి రజనీ 'ముత్తు' రికార్డు కూడా తుడిచి పెట్టుకుపోవడం గ్యారెంటీ అని తెలుస్తోంది. 38 రోజుల్లో రూ. 17 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది.జపాన్ లో మొత్తం 44 సిటీస్ లో ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో రిలీజ్ చేశారు. రానున్న రోజుల్లో అక్కడ ' సరికొత్త రికార్డుని నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా వుంటే గత కొన్ని రోజులుగా ఆస్కార్ నామినేషన్ కోసం భారీ స్థాయిలో లాబియింగ్ చేస్తున్న రాజమౌళి ఇందు కోసం భారీ స్థాయిలో ఖర్చు చేస్తున్నారని ప్రత్యేక ప్రదర్శనల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.'ని అంతర్జాతీయ వేదకలపై హైలైట్ చేయడం కోసం రాజమౌళి పలు ఫిల్మ్ ఫెస్టివెల్స్ లో పాల్గొంటూ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలుస్తూ వస్తున్నారు. గత కొన్ని రోజులుగా లాస్ ఏంజిల్స్ లో వుంటూ 'ఖీఖీఖీ'ని హైలైట్ చేస్తూ ఓటింగ్ బ్యాచ్ ని ఇంప్రెస్ చేసే పనిలో బిజీ బిజీగా గడిపేసిన రాజమౌళి ఎట్టకేలకు తన టాస్క్ ని కంప్లీట్ చేసినట్టుగా తెలుస్తోంది. రీసెంట్ గా రాజమౌళి 'హిట్ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.ఈ సందర్భంగా తను చెప్పిన మాటలే ఇందుకు అద్దంపడుతున్నాయి. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రాజమౌళి మాట్లాడుతూ చాలా రోజులు తరువాత తెలుగు మాట్లాడటం ఆనందంగా వుందన్నారు. గత రెండు నెలలుగా రాజమౌళి 'ఖీఖీఖీ' కోసం పలు అంతర్జాతీయ వేదికల్లో హాలీవుడ్ ప్రముఖులతో ఇంగ్లీష్ తో మాట్లాడుతూ వచ్చారు. రెండు నెలల తరువాత తెలుగులో మాట్లాడటం హ్యాపీగా వుందని జక్కన్న అనడం వెనక అర్థం ఆస్కార్ బరిలో 'ఖీఖీఖీ'ని నిలపడం కోసం తాను వివిధ వేదికలపై పలువురితో మాట్లాడిన టాస్క్ ఫైనల్ గా పూర్తయిందని.వచ్చే ఏడాది ఆస్కార్ అకాడమీ అవార్డుల వేడుక జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో ' ఎంట్రీ సాధించడం కోసం ఎంత వరకు చేయాలో రాజమౌళి అంత వరకు లాబీయింగ్ చేసినట్టుగా తెలుస్తోంది. జక్కన్న టాస్క్ ఏ మేరకు ఫలిస్తుందో తెలియాలంటే 2023 మార్చి 12 వరకు వేచి చూడాల్సిందే.



# సూపర్ స్టార్.. శ్రీవల్లి క్యూట్ హగ్ అదిరింది




తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న వారసుడు సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. సంక్రాంతికి విడుదల కాబోతున్న వారసుడు సినిమా నుండి ఒక్కొక్కటి చొప్పున పాటలను విడుదల చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ సినిమా నుండి రంజితమే అనే పాటను ఈనెల 30వ తారీఖున విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు.రంజితమే పాట విడుదలకు సంబంధించిన విషయాన్ని ప్రకటిస్తూ ఈ పోస్టర్ ను చిత్ర యూనిట్ సభ్యులు విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ పోస్టర్ తమిళనాట మరియు తెలుగు రాష్ట్రాల్లో కూడా వైరల్ అవుతోంది. విజయ్ యొక్క లుక్ ను ఇప్పటికే వారసుడు నుండి విడుదల చేయడం జరిగింది. మొదటి సారి రష్మిక మందన్నా యొక్క వారసుడు లుక్ ను ఈ పోస్టర్ తో రివీల్ చేయడం జరిగింది.సూపర్ స్టార్ తో రష్మిక మందన్నా జోడీ ఎలా ఉంటుందో అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూశారు. ఈ పోస్టర్ ను చూస్తూ ఉంటే వారసుడు సినిమాలో వీరిద్దరి జోడీ చాలా క్యూట్ గా ఉంటుందని అనిపిస్తుందని ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఈ స్టిల్ లో విజయ్ ని వెనుక నుండి హగ్ చేసుకున్న రష్మిక చాలా క్యూట్ గా ఉందనే టాక్ వినిపిస్తుంది.పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్ర ను చేయడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా ఈ సినిమా తో మరోసారి తన పాన్ ఇండియా స్టార్ డమ్ ను నిరూపించుకోవడం ఖాయం అంటూ ఆమె అభిమానులు ఈ స్టిల్ ను చూసిన తర్వాత అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో రష్మిక మరోసారి ఈ స్టిల్ తో వైరల్ అవుతోంది.రష్మిక మందన్నా ఈ సినిమాలో అందాల ఆరబోత తో అభిమానులకు పిచ్చెక్కించడం ఖాయం అన్నట్లుగా అనిపిస్తుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. విజయ్ అంటే తనకు అభిమానం అని.. ఆయనతో నటించే అవకాశం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుగా వారసుడు సినిమా ప్రారంభానికి ముందు రష్మిక వ్యాఖ్యలు చేసింది. సంక్రాంతికి రష్మిక మరో విజయాన్ని సొంతం చేసుకుంటుందేమో చూడాలి.

# ఇక మెగాస్టార్ గానే చిరంజీవి ముగింపు!

149 సినిమాల వరకూ మెగాస్టార్ చిరంజీవి మెరుపులు ఎలా కొనసాగాయో చెప్పాల్సిన పనిలేదు. అపజయమెరుగని నటుడిగా తెలుగు ప్రేక్షకుల్ని అలరించారు. సరిగ్గా 150వ సినిమా ల్యాండ్ మార్క్ మూవీ కి చేరే సరికి ఒక్కసారిగా చిరంజీవి పొలిటికల్ టర్న్ తీసుకున్నారు. ప్రజారాజ్యం పార్టీని స్థాపించడంతో దాదాపు తొమ్మిదేళ్ల పాటు మ్యాకప్ కు దూరమయ్యారు.అప్పటివరకూ నటుడిగా సేవలందించిన చిరంజీవి ప్రజా నాయకుడిగా సేవలందించాలని ఆ రకమైన టర్న్ తీసుకున్నారు. కానీ అక్కడ ఆయన ఆశించిన విధంగా కెరీర్ సాగలేదు. చిరంజీవి లాంటి సౌమ్యుడు రాజకీయాల్లో రాణించాలేడని ఆయన స్వయంగా ప్రకటించి నిష్క్రమించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ సినిమాల్లోకి కంబ్యాక్ అయ్యారు. 150వ సినిమాగా 'ఖైదీ నెంబర్ 150' లో నటించి భారీ సక్సెస్ అందుకుని బాస్ ఈజ్ బ్యాక్ అనిపించారు.ఆ తర్వాత మెగాస్టార్ రాజకీయాలు పట్టించుకున్నది లేదు. పలు పార్టీలు ఆహ్వానం పలికినప్పటికీ తిరస్కరించి నటుడిగానే కొనసాగారు. అయితే సోదరుడు జనసేన పార్టీస్థాపించినా రాజకీయా నాయకుడిగా ఏ నాడు ఆయన కామెంట్ చేయలేదు. పీకే ప్రయాణంలో సక్సెస్ అవ్వాలని ఆకాక్షించారే తప్ప! తాను మళ్లీ రాజకీయుల చేస్తానని చెప్పింది లేదు.అయినా మీడియాలో కథనాలు మాత్రం షరా మూములే. తాజాగా 53వ అంతర్జాతీయ చలన చిత్రాత్రోవాల్లో ఆయన మనసులో మాటని మరోసారి బయట పెట్టారు. 'పదేళ్లు విరామం తీసుకుని సినిమాల్లోకి వచ్చిన తర్వాత అభిమానులు రెట్టింపు అభిమానం చూపించారు తప్ప తగ్గించలేదు. వాళ్లందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇక ఎప్పటికీ సినిమాలు వదిలిపెట్టను.ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్ల అభిమానానికి..ప్రేమకి దాసుణ్ణే. ఆ ప్రేమే ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టాను. శివ శంకర ప్రసాద్ అనే నాకు చిరంజీవిగా జన్మనిచ్చింది చిత్ర పరిశ్రమ.. నా తల్లిదండ్రులకు ధన్యవాదాలు. నేను సినీ పరిశ్రమలో ఉండటం నా అదృష్టం' అని అన్నారు.యన వ్యాఖ్యల్ని బట్టి చిరంజీవి ఇక వెండి తెరకే అంకితమని ఉద్ఘాటించినట్లు తెలుస్తోంది. నటుడిగానే ఆయన సినీ ప్రస్థానాన్ని ముగించాలి అని కృతనిశ్చయంతో ఉన్నట్లు కనిపిస్తుంది. మళ్లీ రాజకీయాలలోకి వస్తారా? అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అడగగా..దాని గురించి మనిద్దరం కూర్చుని తర్వాత మాట్లాడుదాం అని నవ్వేసారు.



# చలికాలంలో పెరిగే మీ షుగర్ లెవెల్స్‌ని తగ్గించుకోవడానికి మీరు 'ఈ' ఫుడ్స్ తింటే చాలు!

మధుమేహం అనేది ప్రాణాంతక వ్యాధి, ఇది జీవితాంతం ఉంటుంది. ఇది ప్రతి సంవత్సరం ఒక మిలియన్ కంటే ఎక్కువ మందిని చంపుతుంది. ఈ దుర్బలత్వం చిన్నవారి నుండి వృద్ధుల వరకు ఎవరినైనా ప్రభావితం చేస్తుంది. శీతాకాలం వంటి కాలానుగుణ మార్పులు కొన్నిసార్లు మీ పరిస్థితిని నిర్వహించడంలో ఇబ్బందులను కలిగిస్తాయి మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో గ్లూకోజ్ నియంత్రణ రుతువులచే ప్రభావితమవుతుంది. వేసవిలో చక్కెర స్థాయి పడిపోతుంది. అదే సమయంలో శీతాకాలంలో మీ చక్కెర స్థాయి పెరుగుతుంది. ఆహారపు అలవాట్లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో మరియు మధుమేహాన్ని చక్కగా నిర్వహించడంలో గొప్పగా సహాయపడతాయి. కొన్ని శీతాకాలపు సూపర్ ఫుడ్స్ ఉన్నాయి. ఇవి మధుమేహాన్ని అదుపులో ఉంచడమే కాకుండా, చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ కథనంలో, మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడే శీతాకాలపు సూపర్ ఫుడ్స్ గురించి మీరు ఇక్కడ తెలుసుకోండి. ఉడికించిన గుడ్డు ఉడికించిన గుడ్డు గుడ్లు ప్రోటీన్ యొక్క ముఖ్యమైన మూలం. గుడ్డులోని తెల్లసొన మరియు పచ్చసొన రెండూ మందంగా ఉంటాయి. ఇది మీ చక్కెర స్థాయిని పెంచకుండా ఉండటానికి మీకు సహాయపడుతుంది. వారానికి 2-4 సార్లు గుడ్లు తీసుకోవడం వల్ల వారానికి 0-1 డైమెన్షన్ల కంటే 40 శాతం మధుమేహం వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. అయితే, ఇది మధ్య వయస్కులైన పురుషులతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. కానీ మహిళలకు కాదు. గుడ్లు ఎక్కువగా తినడం వల్ల మహిళల్లో మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. అలాగే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు గుడ్లు సహకరిస్తాయి. అందువలన శీతాకాలపు సూపర్ ఫుడ్స్ అనువైనవి. మధుమేహం నియంత్రణలో ఉండటానికి మహిళలు అప్పుడప్పుడు ఉడికించిన గుడ్లను అల్పాహారంగా తినవచ్చు. శీతాకాలపు వివిధ శారీరక సమస్యల నుండి బయటపడటానికి దేశీయ చిట్కాలు మీకోసం..శీతాకాలపు వివిధ శారీరక సమస్యల నుండి బయటపడటానికి దేశీయ చిట్కాలు మీకోసం.. వాల్‌నట్ (అక్రోట్లు) వాల్‌నట్ (అక్రోట్లు) వాల్‌నట్‌లు తినే వారిలో మధుమేహం వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తాజా అధ్యయనంలో తేలింది. వాల్‌నట్‌లు తరచుగా గ్లైసెమిక్ నియంత్రణతో సంబంధం కలిగి ఉంటాయి. ఎందుకంటే ఇవి గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు మధుమేహ వ్యాధిగ్రస్తుల బరువును నిర్వహించడంలో సహాయపడతాయి. ఈ చిక్కుళ్లలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మం తేమను నిర్వహించడానికి మరియు జుట్టుకు మంచిది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**